



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 179

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 26 నవంబరు 2023


## రేపు ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తిరుపతి వెళ్లనున్న సీఎం జగన్

● నవంబరు 26, 27 తేదీల్లో తిరుపతి, తిరుమలలో మోదీ పర్యటన ●రేపు సాయంత్రం 5 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి సీఎం జగన్ ●ప్రధానికి స్వాగతం పలికిన అనంతరం విజయవాడ తిరిగిరాక ●ఈ నెల 27 ఉదయం శ్రీవారి దర్శనం చేసుకోనున్న ప్రధాని మోదీ ● అనంతరం హైదరాబాద్ పయనం



**అమరావతి, కలంకౌంటర్ :** ప్రధాని నరేంద్ర మోదీ రేపు (నవంబరు 26) తిరుపతి వస్తున్న సంగతి తెలిసిందే. తిరుమలలో రాత్రికి బస చేసి నవంబరు 27న శ్రీవారి దర్శనం చేసుకుంటారు. కాగా, ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో, ఏపీ సీఎం జగన్ ఆయనకు స్వాగతం పలికేందుకు రేపు తిరుపతి వెళ్లనున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు సీఎం జగన్ రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లనున్నారు. ప్రధాని మోదీకి స్వాగతం పలికిన అనంతరం సీఎం తిరిగి విజయవాడ చేరుకోనున్నారు. ప్రధాని రాక నేపథ్యంలో తిరుపతి, తిరుమలలో భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. వీవీఐపీ పర్యటన నిబంధనలను అనుసరించి తగిన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ధర్మారెడ్డికి రాష్ట్ర సీఎస్ జవహర్ రెడ్డి సూచనలు చేశారు. ప్రధాని మోదీ రేణిగుంట విమానాశ్రయం నుంచి తిరుమల కొండపైకి చేరుకునే మార్గం పొడవునా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నారు. కాగా, తిరుమల పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ వెళ్లనున్నారు.

## తెలంగాణలో బీసీల చేతికి రాజ్యాధికారం రావాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్ష

● తనకు ఏపీ జన్మనిస్తే... తెలంగాణ పునర్జన్మనిచ్చిందని వ్యాఖ్య ● తెలంగాణ రాష్ట్రానికి రుణపడి ఉంటానన్న పవన్ కళ్యాణ్




**తెలంగాణ, కలంకౌంటర్ :** బీజేపీ బీసీలకు రాజ్యాధికారం ఇస్తోందని, తాను ఆ పార్టీకి మద్దతివ్వడానికి ప్రధాన కారణం ఇదేనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన శనివారం వికారాబాద్ జిల్లా తాండూరులో బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి శంకర్‌గౌడ్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణలో బీసీల చేతికి రాజ్యాధికారం రావాలని ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షించారు. తనకు జన్మనిచ్చింది ఆంధ్రప్రదేశ్ అయితే, పునర్జన్మనిచ్చింది తెలంగాణ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తాను రుణపడి ఉంటానన్నారు. ఇక్కడ ప్రజలకు అన్యాయం జరిగితే తిరగబడతానన్నారు. కేంద్రంలో మ రోసారి ఎన్డీయే ప్రభుత్వం రావాలని వ్యాఖ్యానించారు.

## జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్న లోకేశ్



**విజయవాడ, కలంకౌంటర్ :** వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బయట అధికారం చెలాయిస్తున్న జగన్ త్వరలోనే జైలుకు వెళతారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నారు. జైలుకు వెళ్లే సమయం దగ్గర పడింది.. అవినీతి చక్రవర్తి జగన్ తనకు కేటాయించిన ఖైదీ నెంబర్ 6093 డ్రెస్ ఉతికించి పెట్టుకోవాలంటూ లోకేశ్ ఎగతాళి చేశారు. అక్రమాస్తుల కేసులో జగన్ కు మంజూరు చేసిన బెయిల్ ను రద్దు చేయాలంటూ ఎంపీ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంపీ పిటిషన్ పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. జగన్ తో పాటు సీబీఐకి రెండు రోజుల క్రితం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని గుర్తుచేస్తూ లోకేశ్ తాజాగా జగన్ పై విమర్శలు గుప్పించారు. పదేళ్లుగా వివిధ కేసులను మేనేజ్ చేస్తూ వచ్చారని, దొంగ సొమ్ముతో వ్యవస్థలను ఇంకెంత కాలం మేనేజ్ చేస్తారని ప్రశ్నించారు.







# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం







**మచిలీపట్నం,కలంకౌంటర్** : స్థానిక నోబుల్ కాలేజ్ లో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

# కోనా ఆదేశం... కోటి రెడ్డి కార్యరూపం

● కోనా కు అభినందనలు



**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్** : ఎన్నో తరాలు గా స్మశానానికి రోడ్డు లేని దుస్థితి కి స్వస్తి చెప్పిన కోనా, కోటి రెడ్డి. భవనం వారి పాలెం పంచాయితి లో పాత రెడ్డి పాలెం గ్రామానికి సంబంధించి స్మశానం కు వెళ్ళాలి అంటే నరకయాతన. ఇలాంటి పరిస్థితి నుండి ఆ గ్రామస్తులక్కు కోనా, కోటి రెడ్డి రూపంలో ఊరట లభించి ఎన్నో తరాలు గా తీరని కల నెరవేర్చారు. అంతే కాకుండా ఇదే రహదారి గుండా నూతన వైస్సార్ కాలానికి కూడా అనుసందనిస్టు నూతన రహదారి ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా సౌకర్యాలు కలిపించి వారి అభినందనలు పొందారుఎన్నో ప్రభుత్వాలు మారినా ఈ గ్రామస్తుల తల రాతలు మారలేదు.కోనా కు సమస్య తెలియజేసిన వెంటనే స్పందించి నాలుగు లక్షల రూపాయలతో మెటల్ రోడ్డు నిర్మాణం చేయించారు. రాబోయే రోజులు సీసీ రహదారి నిర్మాణం కూడా చేస్తామని తెలిపారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితే ఇటు నూతన వైస్సార్ కాలనీ వాసులు భవనం వారి పాలెం కు రావటానికి ఎంతో దగ్గర అవుతుంది.మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం మాది అని నిరూపించారు కోనా అంటూ గ్రామంలో ఆనందం వెల్లువెత్తుతోంది .

# వైసీపీ పాలనలో ప్రజల జీవన స్థితిగతులు కష్టంగా మారాయి..కాగిత



**బంటుమిల్లి,కలంకౌంటర్** : వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో పేదవారి జీవన స్థితిగతులు చాలా కష్టం తరంగా మారిపోయాయని పెడన నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం బంటుమిల్లి మండలం అత్తమూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కాగిత మరియు తెలుగుదేశం శ్రేణులు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను వారికి అందజేశారు .వారి వివరాలు సేకరించి బాండ్లలో పేర్కొన్న మేనిఫెస్టోను తెలియజేసిన అధికారంలోకి రాగానే తూచా తప్పక అమలు చేస్తామని కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దింపిందని అభివృద్ధి కార్యక్రమం అంటూ ఏదీ జరపలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ పెడన నియోజకవర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు ప్రధానంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య ఇలా ప్రధానమైన సమస్యలు పరిష్కారం కాకుండా నిలిచిపోయాయి అన్నారు ఈ ప్రభుత్వము ఎమ్మెల్యేలు మంత్రులు దోచుకోవడం దాచుకోవడం లకే ప్రాధాన్యత ఇస్తున్నారని కాగిత తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, కొర్లపాడు సర్పంచ్ అట్లూరి రమేష్, పర్ణం సూర్య ప్రకాష్ రావు, టిడిపి కార్యకర్తలు నాయకులు పలువురు పాల్గొన్నారు

# ఆధార్ కేద్రాలు పునరుద్దించాలి



**కొండేపి,కలంకౌంటర్** : కొండపి మండల పరిధిలోని. 30వేల జనాభాకు ఒకే ఒక ఆధార్ సెంటర్.కొండపి లొ 14 గ్రామ సచివాలయాలు. 19 పంచాయతీ పరిధిలోని ప్రజలకు గాను. ఒకే ఒక ఆధార్ సెంటర్. ఆనకర్లపూడి గ్రామం. వెళ్లాల్సి వస్తుంది.. కొండపి మండల పరిధిలోని. ఆధార్ మొత్తం మూడు సెంట్లు అప్డేట్ ఇవ్వగా. కొండేపి పెద్దకళ్ళగుంట. ఆధార్ సెంటర్లు. జూన్ నెలలో ఇనాక్టివ్ అయినాయి.. మండల పరిధిలోని గ్రామ ప్రజలు. ఆధార్ లో పేర్లు మార్పులు చేర్పులు వాటికోసం. కొండేపి ఆధార్ సెంటర్ చుట్టూ తిరుగుతూ. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి. కొండేపి కళ్ళగుంట. లోని ఆధార్ సెంటర్ లని.. అధికారులు పునరుద్దారించాలని. కొండపి మండలం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# దేశ ప్రజలకు భారత రాజ్యాంగం తల్లి వంటిది

● కృష్ణాజిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు







**మచిలీపట్నం,కలంకౌంటర్** : ప్రపంచ దేశాల్లో అన్ని రాజ్యాంగాల కన్నా భారత దేశ రాజ్యాంగంకి ఎంతో గుర్తింపు వుందని కృష్ణా జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నం శెట్టి రాజు అన్నారు. కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో న్యాయమూర్తులు న్యాయవాదులు న్యాయశాఖ సిబ్బంది కక్షిదారులతో ఏర్పాటు చేసిన జాతీయ లాడే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగ ఉల్లంఘన జరిగినప్పుడు హైకోర్టులు సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు రక్షణగా ఉంటాయని తెలియజేశారు. భారత రాజ్యాంగం తల్లి వంటిదని ఎన్ని చట్టాలు వచ్చినా భారత రాజ్యాంగానికి లోబడి ఉండాలని అన్నారు. బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులు ఒకే వేదికపై చేరి సమకూర్చిన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.. ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన హక్కులతో పాటు విధులను కూడా తెలుసుకోవడం జరగాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండటం, జాతీయ పతాకాన్ని గౌరవించడం, తోటి మానవుల్ని సమానంగా చూడటం వంటి ప్రాథమిక విషయాలు అందరూ పాటించాలని అన్నారు.. కృష్ణాజిల్లా పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ విశ్రాంత జిల్లా జడ్జి డాక్టర్ రామకృష్ణ భారత రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను తెలియజేశారు. ప్రజల హక్కులను కాపాడడానికి బిఆర్ అంబేద్కర్ సారధ్యంలో1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం రూపొందించారని 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిందని ఆయన తెలియజేశారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామకృష్ణయ్య భారత రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన హక్కులను ప్రజలకు నిరంతరం తెలియజేసే కార్యక్రమాల్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జాతీయ లాడే ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి పద్మ భారత రాజ్యాంగంలో ప్రజలకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ముఖ్య అంశాలను తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగలహరి భారత రాజ్యాంగాన్ని అమలు చేయడంలో న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.. సీనియర్ న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను బాధ్యతలను విద్యాలయాల్లో విద్యార్థులకు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.. భగవంతుడు తర్వాత న్యాయస్థానాలే ప్రజలకు రక్షగా ఉంటుందని న్యాయశాఖ పవిత్రతను కాపాడుటంలో రాజ్యాంగ పాత్ర కీలకమైందని అన్నారు.

# డిసెంబర్ 22 వరకూ జెండర్ అసమానతలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు

● సెర్ఫ్ సిఇఓ ఏఎండి ఇంతియాజ్









**విజయవాడ,కలంకౌంటర్** : కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వారు జెండర్ అసమానత్వ సమస్యలు ఎదుర్కోవడం కొరకు నిర్మాణాత్మకమైన వ్యూహాలను అమలు చేయడం కొరకు స్వయం సహాయక సంఘాలు, ఇతర ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు /పౌర సమాజ సంస్థలు (సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్స్) అనుసంధానంతో ఈ నెల 25 నుండి డిశంబర్ 22 వరకూ అన్ని రాష్ట్రాలలో జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం నిర్వహించాలని సూచించారని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ సిఇఓ ఏఎండి ఇంతియాజ్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఢిల్లీ లో గౌరవ కేంద్ర మంత్రి సాద్వి నిరంజన్ జ్యోతి, ఫగ్గన్ సింగ్ కులస్తే లు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో శనివారం ప్రారంభించారు. విజయవాడ లోని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ రాష్ట్ర కార్యాల యంలో శనివారం జెండర్ కాంపియన్ పోస్టర్ ను ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే ప్రచార ఇతివృత్తము “భయం, వివక్ష హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా, జెండర్ యొక్క అసమానతలను పరిష్కరించడం ద్వారా మహిళలు జెండర్-వైవిధ్య వ్యక్తుల యొక్క హక్కులను కాపాడటం, సంస్థలను ముందుకు తీసుకువెళ్ళడం”. రాష్ట్రంలో జెండర్ అసమానత్వ సమస్యలపై ప్రచారం కొరకు రాష్ట్రం లోని రూరల్ లైవ్ లీ హుడ్ మిషన్ లలో వివిధ ప్రభుత్వ విభాగాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు / సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ లతో ఒక రాష్ట్ర స్థాయి కోర్ కమిటీ ఏర్పాటు చేసుకుని వారితో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించి, ప్రణాళిక రూపొందించి అన్ని డిపార్ట్ మెంట్ ల ద్వారా జెండర్ ఆధారిత వివక్ష మీద ప్రచారం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ -సెర్ప్ ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ కార్యాలయంలో శనివారం జెండర్ కాంపెయిన్ ను సిఇఓ ఇంతియాజ్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో అన్ని జిల్లాలు ప్రాజెక్ట్ ఆఫీసర్లు, టి పి యం యు, పథక సంచాలకులు, డి ఆర్ డి ఎ జిల్లా స్థాయి సిబ్బంది మరియు మండల స్థాయి వరకు వర్చ్యువల్ పద్ధతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ నవంబర్ 25 నుండి డిశంబర్ 22 వరకూ ప్రణాళిక ప్రకారం 4 వారాలపాటు మొదటి వారం జెండర్ ఆధారిత హింస, రెండవ వారం బాల్య వివాహాలు , మూడవ వారం రక్త హీనత, నాల్గవ వారం బాలికల విద్య అనే అంశాలపై ప్రచారం నిర్వహిస్తామని ఇంతియాజ్ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధించిన పోస్టర్లను సిఇఓ ఇంతియాజ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ సిఇఓ సెర్ఫ్ జి. విజయ కుమారి, హెచ్ఆర్ డైరెక్టర్ పి. సుశీల, పెన్షన్ డైరెక్టర్ పి. లావణ్య కుమారి, హ్యూమన్ డెవలప్ మెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాసులు, స్త్రీ నిధి ఎండి కెవి. నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన జెండర్ కాంపియన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రతినిధిగా సత్య సాయి జిల్లాకు చెందిన పి. ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయం రూ 8,55,858/-లు



**కందుకూరు,కలంకౌంటర్** : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం వ లేటివారిపాలెం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయం రూ 8,55,858/-లు వచ్చాయని ఆలయ కార్యనిర్వాహణాధికారి కేవి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ, అష్టోత్తర నామ పూజ, హెూమం నిర్వహించారు. ఆలయంలో 5 వివాహాలు జరిగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తులు పొంగళ్ళు పెట్టుకుని స్వామివారికి నైవేద్యం సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో సుదూర ప్రాంతాల నుండి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ ఈవో కేవి శ్రీనివాసరావు తెలిపారు.

# రూ 5 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**కందుకూరు,కలంకౌంటర్** : అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన గోళ్ల శేషయ్య కుటుంబానికి సీఎం సహాయనిధి ద్వారా రూ 5,00,000 చెక్కును కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం చెందిన గోళ్ల శేషయ్య అనారోగ్యం భారీన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ కష్టకాలంలో ముఖ్యమంత్రి ,శాసనసభ్యులు ఆర్థిక సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు టీడీపీ ఆర్థిక సాయం

● టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి ,కలంకౌంటర్** : విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్ లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సాయం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు పూర్తిగా బోట్లు కోల్పోయిన వారికి రూ.లక్ష చొప్పున అందించాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా పాక్షికంగా బోట్లు పాడైపోయిన వారికి రూ.50 వేలు, బోటుకలాశీలకు రూ.5 వేల చొప్పున పార్టీ ఆర్థికసాయం అందించనుంది. ఫిషింగ్ హార్బర్ లో బోట్లు కోల్పోయిన బాధితులను పూర్తిగా ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. చేసే సాయానికి కూడా అంతశాతం, ఇంతశాతం అంటూ అంటూ కొర్రీలు విధించింది. బాధితులకు బాసటగా నిలబడేందుకే ఆర్థిక సాయం అందించేందుకు టీడీపీ ముందుకు వచ్చింది. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధితులకు కొత్తబోట్లు అందించడంతో పాటు అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి పాలన నూతన అధ్యాయానికి నాంది - ఎం ఎల్ ఏ కోనా రఘుపతి

● లక్ష63 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వం కే దక్కుతుంది






**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్** : రాష్ట్రం లో2019ఎన్నికల్లో భాగం గా ముఖ్యమంత్రి గా గెలిచిన జగన్మోహన్ రెడ్డి తో నూతన అధ్యాయానికి బీజం ఏర్పడింది అని ఎం ఎల్ ఏ కోనా రఘుపతి అన్నారు. మండలంలోని భవనం వారి పాలెం పంచాయి తీ లో రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరల ఎందుకు కావాలి?,పల్లె నిద్ర కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడి పాలెం గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.అనంతరం వైసీపీ పార్టీ జండా ను ఆవిష్కరించారు. గ్రామంలో తిరుగుతూ పాత రెడ్డి పాలెం లోని అంబేత్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే గ్రామంలో చిన్నారులకు పాఠశాల కు వెళ్లే మార్గం ఛిద్రంగా ఉండటం ఉపాధ్యాయులు చిన్నారులు ఇబ్బందులకు గురి అవటం కోనా దృష్టికి రావటం తో నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అని పరిశీలించారు. అక్కడే పాఠశాల ఆవం-ఐలోమొక్కలు నటి చిన్నారి విద్యార్థులు తో మాట మంతి నిర్వహించారు. అక్కడినుండి పలు అబివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసుకుంటూ వేదిక కు చేరుకొని భవనం వారి పాలెం సచివాలయ సమీపంలో వైసీపీ జండా ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నుద్దేశించి కోనా రఘుపతి మాట్లాడుతూగాంధీ కలలు కన్న స్వరాజ్యానికి 2019లో అడుగు పడింది అన్నారు.దీనికి నిదర్శనంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు తొలి మెట్టు అన్నారు. పల్లెలు దేశానికి పట్టు కొమ్మలు అన్న విధంగా నేడు గ్రామాలు అబివృద్ధి చందాయి అన్నారు. పరిపాలన ప్రతి ఒక్కరి ముంగిట్లోకి తెచ్చిన ఘనత తమ పార్టీ కే దక్కుతుంది అన్నారు.సచివాలయ నిర్మాణం వలనపరిపాలన సౌలభ్యం జరిగి అబివృద్ధి క్షేత్ర స్థాయి నుండి అవటానికి సాకారం ఉంటుంది అన్నారు.అంబేత్కర్ చెప్పినట్లు సమ సమాజ స్థాపన, అందరిని గౌరవాన్ని ఇవ్వాలి అనే విధంగా తమ పార్టీ సిద్ధాంతాలు ఉన్నాయి అన్నారు.. ఆయన స్పూర్తి తోనే రాజకీయం లో రిజర్వేషన్లు కలిపించి సామాన్యుని కూడా రాజకీయ నాయకుడిగా తయారు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అయింది అని ఆనందం వ్యక్తం చేశారు.అబ్దుల్ కలాం చెప్పినట్లు మహిళ సాధికారత వలన మహిళలు పురోగతి సాదించుతారు అన్నారు.మహిళల పురోగతి అనేక రంగాలలో శిక్షణ ఇచ్చి వారి అబివృద్ధి వారి చేతుల్లో నే ఉంచిన ఘనత తమ పార్టీ కె దక్కుతుంది అన్నారు.అమత్య సేన్ చెప్పిన విధంగా మానవ వనరులు అబివృద్ధి ద్వారా రాష్ట్రం సుస్థిర అబివృద్ధి సాధిస్తుంది అన్నారు.భవిష్యత్ తరాలకు బాసటగా జగన్మోహన్ రెడ్డి ఉంటున్నారు.అందరికి ఆదర్శంగా ఆంధ్ర రాష్ట్రం విరజిల్లుతుంది అన్నారు. కరోన సమయంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా కరోన ఉన్న ప్రాంతాలలో ప్రజలకు సేవ చేసి కరోన సమస్య తీరే వరకు ప్రజలకు అండగా తమ ప్రభుత్వం నిలిచింది అన్నారు. అప్పుడు మిగిలిన రాష్ట్రాలకు ఆంధ్ర రాష్ట్రం ఆదర్శంగా ఉంది అన్నారు. .గత ప్రభుత్వం హయం లో జి ఎస్ టి16వ స్తానం ఉన్న రాష్ట్రం ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం3వ స్తానం లో నిలిచింది అన్నారు..దేశ నాయకులు, నోబెల్ గ్రహీతలు సూచన మేరకే ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు వైసీపీ ప్రభుత్వం రూపొందించి ప్రజలకు అందించింది అన్నారు. పేదలకు సంక్షేమం తప్పు అన్న వాళ్ళు ఇప్పుడు జగన్మోహన్ ను అనుసరించటం విడ్డూరంగా ఉంది అన్నారు.ప్రతిపక్ష పార్టీ వారి మ్యానిఫెస్టోలో ఒక్క అంశం కూడా అమలు చేయకుండ ప్రజలను నయవంచన చేసింది నిజం కాదా అని సభ సాక్షిగా ప్రశ్నలు సంధించారు.తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలను99శాతం నెరవేర్చి ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాల రద్దు వైసీపీ మూడు విడతల్లో చేసి వాగ్దానం నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నా%శీ% అన్నారు..కొత్త రెడ్డి పాలెం స్మశానం కు రహదారి కోసం ఎన్నో తరాలు గా ఎదురుచూస్తున్న సాధ్యం కాలేదు అన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వ హయం లో రహదారి నిర్మాణ%శీ%చేసాం అన్నారు. ప్రజలు చంద్రబాబు కు రానున్న రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు ద్వారా ప్రజాసంక్షేమ ఆశించే పార్టీ కి ఓటు వేసి అవసరానికి వాడుకొని వదిలేసే పార్టీకి బుద్ధి చెప్పాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ బాజీ, ఉపాధ్యక్షుడు కృపానందం, ఎంపీటీసీ సింధు, విజయ రాజు, సర్పంచ్ లు మాధవరావు, నాయకులు కోటి రెడ్డి,శివరెడ్డి, బడుగు ప్రకాష్,సుబ్బారావు, హుస్సేన్,ప్రసన్న రాజు,రాజేష్, ఎంపీడీఓ శేషామాంబ, ఈఓపిర్డ్ పద్మజ, కార్యదర్శి వసుంధర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్పు రావాలంటే... కాంగ్రెస్ రావాలి...

**● తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి సాధించింది ● బిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం ఓకే గూటి పక్షులు ● మధిర కాంగ్రెస్ సభలో ప్రియాంక గాంధీ**



**మధిర,కలంకౌంటర్ :** అన్ని వర్గాల ప్రజల్లో సమన్యాయం మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ అన్నారు. శనివారం మధిర పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిర్వహించిన కాంగ్రెస్ విజయ్ బేరి సభలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ తాను ఇచ్చిన ఎన్నో హామీలను నెరవేర్చలేదన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మీ ఓటు చాలా విలువైనదని. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల త్యాగాల వల్లే తెలంగాణ ఏర్పడిందని, అలాంటి రాష్ట్రం అభివృద్ధి చెందాలని తాము భావించామన్నారు. కానీ ప్రజల ఆకాంక్షలు ఈ పదేళ్ల కాలంలో నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ప్రాణత్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో అమరుల ఆకాంక్షలు నెరవేరాయా? ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరాలన్నారు. తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి సాధించిందన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయని హామీ ఇచ్చారు. ఈ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చింది? అని ప్రశ్నించారు. నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షలు లీక్ కావడంతో యువతను తీవ్ర నిరుత్సాహానికి గురి చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని ప్రియాంక గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు రాగానే ప్రతి మహిళ ఖాతాలో రూ.2500 వేస్తామని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతుకు ఏడాదికి రూ.15 వేలు, వివాహం చేసుకునే యువతలకు లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తామన్నారు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల హామీలను అమలు చేశామని ఆమె గుర్తు చేశారు. తాము ప్రసంగిస్తున్న సభలో అరగంటలో మూడుసార్లు కరెంటు పోయిందని ఎక్కడ 24 గంటలు కరెంటు ఇస్తున్నారని ఆమె ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం యువత భవిష్యత్తును చీకట్లోకి నెట్టిందన్నారు. యువకుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందన్నారు. ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇచ్చామని పోడు భూములకు పట్టాలు ఇచ్చామని ఆమె గుర్తు చేశారు. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్న ఎంఐఎం తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఏడెమిస్థానాల్లో పోటీ చేస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి స్థానం లేదని, బీఆర్ఎస్ కోసం బిజెపి ఎంఐఎం పార్టీలు పనిచేస్తున్నాయని ఆమె విమర్శించారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.

# టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** స్థానిక టీ.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో రాజనీతి శాస్త్ర విభాగం మరియు ఐక్యుఏసి ఆధ్వర్యంలో నవంబర్ 26ను పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు రాజ్యాంగ విలువలు, స్ఫూర్తి, లక్ష్యాలను తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఎ.ఎం . రవి కుమార్ ప్రసంగిస్తూ రాజ్యాంగ పరిణామ క్రమాన్ని సింహావలోకనం చేసి, రాజ్యాంగ విలువలు, లక్ష్యాల గురించి విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర గారు ప్రసంగిస్తూ విద్యార్థులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి . రాజగోపాల్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత రాజ్యాంగ పనితీరు, పాలకుల యొక్క జవాబు దారితనం, సమాఖ్య స్ఫూర్తి, రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల యొక్క హక్కులు విధులు అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు .కోటపాటి నరేష్ రాజా ప్రసంగిస్తూ రాజ్యాంగ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాలి, రాజ్యాంగంపై ప్రజల యొక్క అవగాహన ఎలా ఉండాలి, ప్రతి పౌరుడు రాజ్యాంగ పరిరక్షకుడిగా ఎలా ప్రవర్తించాలి వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు సిబ్బంది అందరూ భారత రాజ్యాంగ విలువలు, అంశాలు తెలియజేసే విధంగా రాజ్యాంగ ప్రవేశికను (ప్రేమబుల్ ) చదివి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# శాస్త్రోక్తంగా నాగ ప్రతిష్ట





**కందుకూరు,కలంకౌంటర్ :** శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఎదుట శనివారం జంట నాగ ప్రతిష్ట శాస్త్రోక్తంగా వేద పండితులు భాస్కర శాస్త్రి ఆధ్వర్యంలో జంటనాగుల ప్రతిష్టా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాలు నడుమ గోమాతచే నాగేంద్ర స్వామిని బయటకు తీసుకుని వచ్చి అభిషేకాలు నిర్వహించి పునః ప్రతిష్ట చేశారు. అనంతరం శ్రీ వల్లి దేవసేన కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.సాయంత్రం దీక్షాపరులచే అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాల కుటుంబ సభ్యులు, శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు కాటా చెంచురామయ్య, నల్లబోతుల మురళి, దాసరి శ్రీనివాసులు, ఉన్నం వీరస్వామి, ఇస్కాల వెంకట నరసింహం, మాదాల వెంకటేశ్వర్లు, అయ్యప్ప స్వామి భక్తులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద భవనానికి రూ 101,116/-లు విరాళం

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు, కనిగిరి రోడ్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు కందుకూరు వాస్తవ్యులు అనుమాల శెట్టి శ్యామ్ ప్రసాద్ ధ?ప? భార్గవి అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ 101,116/-లు విరాళము అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ భవనానికి సహాయ సహకారాలు అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకి శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈకార్యక్రమంలో శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు కే.ఎస్ .వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల.వెంకట నరసింహ, నల్లబోతుల మురళి, మాదాలవెంకటేశ్వర్లు, కాటా.చెంచురామయ్య, దాసరి. శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి, ఆదిత్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జర్మనీ హెడ్ క్వార్టర్ గా ఉన్న మల్టీ నేషనల్ కంపెనీ ఇంపార్

**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సైబర్ సెక్యూరిటీ ఇంజనీరింగ్ విద్యార్థులకు శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. ఇంపార్ సంస్థ సీఈఓ సర్టాక్ సెటినర్, హెడ్ ఆఫ్ ఇండియా ఆపరేషన్ అధినేత మోహన్ కృష్ణ మరియు సీనియర్ కన్సల్టెంట్ అండ్ మేనేజర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపిక ప్రక్రియ జరిగింది. ఎంపికైన విద్యార్థులకు తమ హైదరాబాద్ బ్రాంచ్ లో నాలుగు నెలల ట్రైనింగ్ తో పాటు స్టైఫండ్ వుంటుందన్నారు. తదనంతరం సాఫ్ట్వేర్ ఇంజనీర్లు గా, ఐదు నుంచి ఆరు లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు గా ఉద్యోగం కల్పించనున్నట్లు సర్టాక్ సెటినర్ తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలో ఉద్యోగ ఆఫర్ లెటర్ ను సాధించిన విద్యార్థులు యస్. సింధు ప్రియా, బి. పల్లవి, జి. లక్ష్మీ శ్రావ్య మరియు కె. టీచరణ్ కుమార్ రెడ్డి లను కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ అభినందించారు. అలాగే తుది రౌండ్ కు ఎంపికైన మరో 7 మంది విద్యార్థులు కూడ ఆఫర్ లెటర్ ను సాధిస్తారని ప్రగాఢ నమ్మకం తనకుందన్నారు. అంతర్జాతీయ మల్టీ నేషనల్ కంపెనీ ఉద్యోగాలకు 11 మంది ప్రకాశం విద్యార్థులు ఎంపిక తమ నాణ్యమైన విద్య ప్రణాళికకు గీటు రాయని తెలిపారు. ఏ.ఐ బేస్డ్, స్ట్రాటజిక్ కన్సల్టింగ్, ప్రాసెస్ ఆప్టిమైజేషన్ మరియు ఆటోమేషన్ కు ప్రసిద్ధిగాంచిన ఈ సంస్థలో తమ విద్యార్థులకు ఉన్నత అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. మల్టీ నేషనల్ కంపెనీల కొలువులు కష్టమైన ఈ తరుణంలో , ప్రాంగణ ఎంపిక జరిగేలా కృషి చేసిన విజయ శ్రీనివాస్ ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల టిపిఓ యస్.బాలకృష్ణ, ఏ.ఓ దాసరి కొండలరావు మరియు ప్లేస్మెంట్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.




# వైభవంగా అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామికి వైభవంగా గురు స్వామి కె ఎస్ వెంకటేశ్వర్లు పుష్పాభిషేకం నిర్వహించారు. పలుకూరు కి చెందిన కొండూరి సురేష్ రెడ్డి శ్రీ అయ్యప్ప స్వామికి బెంగళూరు నుంచి తెచ్చిన పుష్పాలను శుక్రవారం నగరోత్సవంలో స్వామి అలంకారానికి వినియోగించారు. శనివారం శ్రీ అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకం లో సురేష్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు స్వామి కే ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పుష్పయాగం వైభవంగా నిర్వహించామని తెలిపారు. పుష్ప యోగంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. అదేవిధంగా శ్రీ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం కార్తీక పౌర్ణమి సందర్భంగా, భక్తులకు అన్న ప్రసాద వినియోగం, అయ్యప్ప స్వామి ఆలయంలో విశేష పూజలు, సాయంత్రం జ్వాలాతోరణం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కుట్రలు, కుతంత్రాలను ఛేదిస్తూ ప్రజాక్షేత్రంలోకి "యువగళం"



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ జనగళమే యువగళంగా యువ-నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 79రోజుల సుదీర్ఘ విరా మానంతరం మళ్లీ ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతోంది. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన, అవినీతి బాగోతాన్ని ఎండగడుతున్న తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడంతో అనివార్య పరిస్థితుల్లో సెప్టెంబర్ 9వ తేదీన కోనసీమలోని రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద యువనేత లోకేష్ పాదయాత్రకు తాత్కాలిక విరామం ప్రకటించారు. తర్వాత దేశరాజధాని డిల్లీలో జగన్మోహన్ రెడ్డి అరాచకపర్వంపై న్యాయపోరాటం చేస్తూనే యువనేత లోకేష్ జాతీయస్థాయి నేతల మద్దతు కూడగడుతూ జాతీయ మీడియాలో తమ గళాన్ని బలంగా విన్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న తీరును ఆమె దృష్టికి తెచ్చారు. అధినేతను అక్రమంగా నిర్బంధించి రాబోయే ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకున్న జగన్ అండ్ కో కుట్రలను పటాపంచలుచేస్తూ న్యాయదేవత ఆశీస్సులతో చంద్రన్న త్వరలో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టబోతున్నారు. తాజా పరిణామాలను పార్టీ పెద్దలతో చర్చించిన యువనేత లోకేష్ అన్ని అడ్డంకులను అధిగమించి ఈనెల 27వతేదీ నుంచి గతంలో పాదయాత్ర నిలుపుదల చేసిన రాజోలు నియోజకవర్గం పొదలాడ నుంచి యువగళాన్ని పునఃప్రారంభించాలని నిర్ణయించారు. ఉమ్మడి తూర్పుగోదావరిలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కొనసాగనున్న యువగళం పాదయాత్ర... తుని మీదుగా ఉమ్మడి విశాఖ జిల్లాలోకి ప్రవేశించనుంది.

# కెన్నెడీ హైస్కూల్‌లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** విజయవాడ రూరల్ మండలం నున్న కెనడీ హైస్కూల్‌లో వార్షిక క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిటివి రమణ, స్పోర్ట్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గోపాలకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అతిథులు జిటివి రమణ, గోపాల కృష్ణకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం గెలుపొందిన జట్లకు, క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా జిటివి రమణ మాట్లాడుతూ క్రీడలు, ఆటలు ఆడటం వల్ల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే, క్రీడలు, ఆటలలో గెలుపొందిన సర్టిఫికెట్లు ఉన్నత విద్యా కోర్సులతో పాటు ఉద్యోగాల్లోకి ప్రవేశాలు పొందేందుకు అదనపు ప్రయోజనంగా ఉంటాయన్నారు. కెనడీ హైస్కూల్ చైర్మన్ సత్య రామకృష్ణ, డైరెక్టర్ సాయి తేజ కశ్యప్, ప్రిన్సిపాల్ రత్న కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ అప్పల రాజు పాల్గొన్నారు.

# అవకతవకలు సరిదిద్దాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణాజిల్లాలో ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఓటర్ల జాబితాలోని చెల్లని ఇంటి నంబర్లు, నకిలీ ఓట్లు లాంటి అవకతవకలను వెంటనే సరిదిద్దాలని జిల్లా ఎన్నికల అధికారి, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ని కోరుతూ శనివారం కలెక్టర్ బంగ్లాలో వినతి పత్రాన్ని అందించిన మచిలీపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని).

# అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం



**బాపట్ల, కలంకౌంటర్ :** స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవం శనివారం ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ, ఎంపవర్మెంట్ కమిటీ, నేషనల్ సర్వీసెస్ స్కీమ్ యూనిట్ 3 వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మిస్ జ్యోతి మహిళా పోలీస్ బాపట్ల పాల్గొని ఆమె మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై బాలికలపై పెరుగుతున్న దాడులు, హింసపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన కల్పించడం చాలా అవసరమని మహిళలపై హింస అనేది మానవ హక్కుల ఉల్లంఘన అని తెలియజేశారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయి అని వాటి సాయంతో ధైర్యంగా పోరాడవచ్చు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు స్క్రిప్ట్ చాలా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పుల నేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దోపలపూడి రామ్మోహన్రావు, గెల్లి. దిలీప్ కుమార్ సెక్రెటరీ మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ నజీర్, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జె. వరలక్ష్మి, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ జె.లక్ష్మి లలిత ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 అధ్యక్షురాలు వై.శృతి ట్రిపుల్ విభాగపతి డాక్టర్ ఎం రమాదేవి, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ వి అరుణ, స్టూడెంట్స్ అ ఫైర్స్ కన్వీనర్ ప్రొఫెసర్ నిరంజన్ బాబు, ఉమెన్ అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తెర ముందు తమ్ముడు.. తెర వెనక జగన్..ఇసుక దోపిడీపై నక్కా వ్యాఖ్యలు

● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు





**అమరావతి,కలంకౌంటర్ :** తెర ముందు తమ్ముడు, తెర వెనుక అన్న అన్నట్లుగా రాష్ట్రంలో ఇసుక దోపిడీకి జగన్ తెర లేపారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేషీ ఆధ్వర్యంలో జరిగే ఇసుక కుంభకోణంలో తెర ముందు ముఖ్యమంత్రి సోదరుడు అనీల్ ఉంటే, తెర వెనుక ఉంది జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఈ నాలుగున్నరేళ్లలో సాగిన ఇసుక దోపిడీ ఒక ఎత్తైతే వచ్చే ఆరు నెలలు సాగే దోపిడీ మరో ఎత్తన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో కూడా తెలుసుకోవటానికి వీలులేకుండా చేశారన్నారు. టెండర్ డాక్యుమెంట్‌లో ఏముందో తెలుసుకోవాలంటే దేశంలో ఎక్కడా లేని విధంగా 29.5 లక్షల రూపాయల ధర నిర్ణయించడం దోపిడీ కాక మరేంటని ప్రశ్నించారు. దోపిడీ కోసమే వెంకట్‌రెడ్డిని ఏపీఎండీసీ ఎండీగా తీసుకొచ్చారన్నారు. మార్చి నెలలోనే హరిత ట్రిబ్యునల్ ఇసుక తవ్వకాలు నిషేధించినా ఆదేశాలను బేఖాతరు చేశారన్నారు. నిబంధనలు అన్నీ ఉల్లంఘించి ఇసుక దోపిడీ చేస్తూ చంద్రబాబుపై ఎదురు కేసు పెట్టటం సిగ్గనిపించట్లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమాలు, బిల్లుల చెల్లింపులపై తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకు తిరుగుతున్నారన్నారు. ఇసుక తవ్వకాలపై దొంగ వే బిల్స్ విషయంలో కలెక్టర్ల నుంచి అధికారులంతా బలికావాల్సిందే అని నక్కా ఆనంద్ బాబు పేర్కొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం

● హోంమంత్రి తానేటి వనిత







**కొవ్వూరు,కలంకౌంటర్ :** రాష్ట్రంలో ప్రతి గడపలో అర్హులైన అందరికీ సంక్షేమం అందిస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 166వ రోజు సాయంత్రం కొవ్వూరు రూరల్ ఆరికిరేవుల గ్రామంలో హోంమంత్రి పర్యటించారు. ముందుగా గ్రామంలోని వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వం

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి



**అనకాపల్లి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లుగా అవినీతిలో కూరుకుపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆరోపించారు. పురందేశ్వరి మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 100 మండలాలనే కరువు ప్రాంతాలుగా గుర్తించడం అన్యాయం. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభించి గుళ్ళు, గోపురాలు, మూల విగ్రహాలు కూలదీసి పరిపాలన సాగిస్తున్నారు. విశాఖకు రైల్వే జోన్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణం. రాష్ట్రంలోని నిరుపేదల కోసం 25 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే ఇప్పటివరకు 20 శాతం పూర్తి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. రాష్ట్రంలో విధ్వంసకర పాలన నడుస్తుంది. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి వేధిస్తున్నారు. మిగిలిన కరువు మండలాలపై కనీసం మంత్రివర్గ సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రభుత్వ విధి విధానాలు అవినీతిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పటం మానేసి నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ నాయకుల ఆరోపణలు సమాధానం చెప్పాల్సిన అవసరం తనకు లేదని పురందేశ్వరి పేర్కొన్నారు.

# రైతులు, పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన సీఎం జగన్మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు రైతులు, పేద ప్రజల జీవితాల్లో నేడు వెలుగు నింపిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. శనివారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయము నందు చుక్కల భూములకు శాశ్వత పరిష్కారం అందజేస్తూ చుక్కల భూములకు సంబంధించిన రైతులకు, పేద ప్రజలకు శాశ్వత హక్కును కల్పిస్తూ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి అసైన్మెంట్ భూములు వలన ఇబ్బందులు పడుతున్న రైతులకు పేదవారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి హక్కులను కల్పిస్తూ రాష్ట్ర చరిత్రలో సాహమైన నిర్ణయాన్ని తీసుకున్న ఏకైక మ-ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో ఐదు మండలాల తహసిల్దార్లు చుక్కల భూములను సేకరించి వాటిని జాయింట్ కలెక్టర్ కు పంపించి, 20 సంవత్సరాలకు లోపు ఎవరికైతే రైతులకు పట్టా ఉందో వారికి శాశ్వత హక్కు కల్పించే విధంగా వీటిని రూపొందించారని అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో సుమారు ఎనిమిది వేలకు ఎకరాలకు పైగా రైతులకు శాశ్వత హక్కును కల్పిస్తూ వారికి పత్రాలు అందజేశామని తెలిపారు. రెండో విడత కూడా మరొకసారి అసైన్మెంట్ కమిటీ ని ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రైతులకు భూములను పంపిణీ చేస్తామని తెలిపారు. ఒకపక్క రైతులకు భరోసా కల్పిస్తూ మరోపక్క రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శోభిక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటి శ్రీ వాసవి మాతా ఆలయాన్ని సందర్శించిన దేవకి

● దేవకిని ఘనంగా సన్మానించిన రాయచోటి ఆర్యవైశ్య సంఘం



రాయచోటిలో నిర్మిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కనిగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పాలకవర్గంతో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు సందర్శించారు. నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వాసవి అమ్మవారి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా, వైభవంగా పూర్తి గా రాతి నిర్మాణంతో నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. దానిలో భాగంగా శనివారం రాయచోటి లో వాసవి అమ్మవారి ఆలయాన్ని దర్శించామని తెలిపారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని దేవకి అన్నారు. అనంతరం దేవకి వెంకటేశ్వర్లను రాయచోటి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి సురేష్ కుమార్, కార్యదర్శి కేపీఎల్ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు సత్యరాజ్, ఆంజనేయులు, ప్రతాప్ కుమార్, పుష్పహాస్ దేవకిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, కోశాధికారి బచ్చు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

–రవికుమార్,9346935672

# పార్లమెంట్ పరిధిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

● ఎంపీ వల్లభనేని బాలశౌరి











**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామము నందు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ 1.89 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్ ను పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ,శాసనసభ్యులు కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా బందరు ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ చంద్రాల ప్రజలకు ప్రతి రోజు త్రాగు నీరు అందించేకు ఈ మైక్రో ఫిల్టర్ ను ఏర్పాటు చేయడం సంతోషాన్నిచ్చింది అన్నారు. ప్రజలకు అవసరమైన త్రాగు నీరు మరియు మౌలిక సదుపాయాల రూపకల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం ఇదే చంద్రాల గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలో త్రాగునీటిని అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు 18.88 లక్షల రూపాయలను కేటాయించినట్లు పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో మచిలీపట్టణం -భీమవరం రైల్వే లైను పై ఎల్ సి నెంబర్ 3 మరియు మచిలీపట్టణం - విజయవాడ రైల్వే లైను పై ఎల్.సి.నెంబర్ 52 లపై ఒక పెద్ద ఫ్లై ఓవర్ 320 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టాము అన్నారు. కాంకర్ కంపెనీ వారి సి.ఎస్.ఆర్ నిధులు కోటి రూపాయల వ్యయంతో మునిసిపల్ బాలికల హై స్కూల్, (ప్రైమరీ స్కూల్ (పార్క్ స్కూల్) ను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అంజుమన్ కమిటి వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం నిమిత్తం 20 లక్షలు మంజూరు అయ్యాయి అని ముస్లిం సోదరుల శుభకార్యాలకు ఇది తోడ్పడుతుంది అని అన్నారు. ఆర్.ఈ.సి. ( రూరల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ) వారి సి.ఎస్.ఆర్ నిధులు ఒక కోటి రూపాయలతో పెద ఎరుకపాడు నందు కమ్యూనిటీ హాల్ నిర్మానానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి లిఫ్ట్ సౌకర్యం కోసం 35 లక్షల నిధులు మంజూరు, ఏపీ టిడ్కో ఇళ్ళ వద్ద ఒక కోటి రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణంనకు ప్రతిపాదనలు, గుడ్లవల్లేరు మండలం అంగలూరు నందు 32 లక్షలతో సి ఎస్ ఆర్ నిధులతో నిర్మాణం వంటి అభివృద్ధి అడుగులు వేస్తున్నామని వివరించారు. గుడివాడ పట్టణంలో 72 కోట్లతో అమృత్ 2.0 పనులు చేపడుతున్నామన్నారు. జల జీవన్ పథకం కింద 200 కోట్లతో ఇంటింటికి కుళాయ పథకంను అమలు జరిపేందుకు కృషి చేస్తున్నానని త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుంది అని ఇక ప్రజలు త్రాగునీటి కోసం ఎదురు చూసే కష్టాలు ఉండవని పేర్కొన్నారు.

Machilipatnam vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా...
దీపావళి... సంక్రాంతి... క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు
స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com